# ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి/ ఫిబ్రవరి 12:** టీఎన్జీవోస్ యూనియన్ నర్సంపేట తాలూకా కార్యవర్గ సమావేశం తాలూకా అధ్యక్షులు సురేష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా కార్యదర్శి గాజే వేణుగోపాల్,కోశాధికారి పాలకుర్తి సదానందం హాజరై,సమావేశమును ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఉద్యోగ సమస్యలు పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని,పి ఆర్ సి ని వెంటనే అమలు పరచాలని,ఎంప్లాయి హెల్త్ స్కీంను అమలు చేయాలని,ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని,ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గద్దల రాజు,జిల్లా సహాయ కార్యదర్శులు గణేష్,వంశీ,జిల్లా నాయకులు సుమన్ జిత్ర తాలూకా నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,శ్రీనివాస్,రమాదేవి,లక్ష్మణ్,శ్రీధర్, అనిల్,సూర్యతేజ, శివకుమార్,కుమార్,పాషా,మీనా,అరుణ మల్లికార్జున,సందీప్ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వీడ్కోలు సమావేశం

● ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం, ప్రణయ్ కుమార్






**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని నెక్కొండ తండా యందు మోడల్ స్కూల్లో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రణయ్ కుమార్ విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలని, అలాగే సరైన ప్రణాళికతో పాఠ్యాంశాలను చదువుకోవాలి పదవ, తరగతి, ఇంటర్మీడియట్ లో మంచి ఉత్తీర్ణత సాధించాలని పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు ఆటపాటలతో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రిన్సిపల్, అధ్యాపక బృందం మరియు ఏఏపిసి చైర్మన్ ఈరమ్మ ఉప సర్పంచ్ బోడ లక్ పతి మరియు పేరెంట్స్ నాగయ్య లు పాల్గొన్నారు.


# కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం...


● బీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి సాంబ పస్తం ఫిబ్రవరి 12:** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు పూర్తిగా కార్మిక వ్యతిరేకమని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య అన్నారు. కార్మిక సంఘాల బహిరంగ సభలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ, లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు రాజీలేని పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.నాలుగు లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి తెలంగాణ కార్మికుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం మద్దతు ప్రకటించి చేతులు దులుపుకోవద్దని, కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.ఈ సభకు కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మాజీ ఎంపీ హనుమంతరావు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే వివిధ కార్మిక సంఘాల నాయకులు ఏఐటీయూసీ అధ్యక్షులు బాలరాజు, సీఐటీయూ అధ్యక్షులు పాలడుగు భాస్కర్, టీయూసీఐ (ఎస్ఎల్) పద్మ, ఐఎఫ్‌టీయూ శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ ప్రకాష్ గౌడ్, హెచ్ఎంఎస్ రెబ్బ రామారావు హాజరై సంఘీభావం తెలిపారు.

# ఎమ్మార్వో, డిప్యూటీ ఎమ్మార్వోలను కలిసిన చెరువు ముందరి తండ గ్రామ సర్పంచ్ కునోస్త్ మంగమ్మ- శ్రీనివాస్





**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చెరువు ముందరి తండా గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ కునుసోతు మంగమ్మ – శ్రీను, ఉప సర్పంచ్ మూడు మంగమ్మ –రాజేందర్ లు నెక్కొండ ఎమ్మార్వో వేముల రాజ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ పల్లకొండ రవి వారిని కలిసి సన్మానించడం జరిగింది. ఇందులో భాగంగా వార్డ్ మెంబర్లు జిపిఓ ప్రభంజన్ ,శ్రీనివాస్, మాజి ఉప సర్పంచ్ హరిలాల్, రాణు, లాల్ సింగ్, లక్ష్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు జన్మదిన వేడుకలు

● పాల్గొన్న టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు జన్మదిన వేడుకలు స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కేక్ కట్ చేయించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,లవుడియా తిరుమల్,నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, రామాలయం కమిటీ చైర్మన్ కామారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,పిఏసిఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కొనిజెటి బిక్షపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, చల్లా రగొత్తం రెడ్డి, మాజీ పిఏ సి ఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మెట్టు నర్సింహా రెడ్డి,వజ్రలా వెంకట్ రెడ్డి,బత్తుల సుబ్బారెడ్డి, మువ్వా వెంకటేష్,రెడ్డిమైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, మహ్మద్అన్వర్, వార్డ్ సభ్యులు రావుల మధుకర్ రెడ్డి,చల్లా విష్ణు రెడ్డి, ఎండి అమీర్, యాట వినిత్,బాల్నే ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ రవి పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను కాల రాసే ప్రభుత్వం కాలగర్భంలో కొట్టుకుపోతుంది: ఏఐటియుసి, సిఐటియు




**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు కోడుల విధానాన్ని తీసుకువస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని కాలగర్భంలో కలిపేయక తప్పదని కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నెక్కొండ మండల కేంద్రంలోని హై స్కూల్ సెంటర్ నుండి రైల్వే స్టేషన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఏఐటియుసి సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన నినాదాలు చేశారు కనీస వేతనం 26 వేలు అందించాలని స్కీం వర్కర్స్ అందర్నీ పర్మినెంట్ చేయాలని 50 సంవత్సరాలు నిండిన హమాలీ కార్మికులకు ప్రభుత్వమే 6000 పింఛను అందించాలని పలు డిమాండ్లతో కూడిన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ర్యాలీ అనంతరం ఏఐటీయూసీ జాతీయ నాయకులు పనస ప్రసాద్ సిఐటియు రాష్ట్ర నాయకులు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి వెంకటయ్య ఎఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు గారలు మాట్లాడుతూ నుండి నేటి వరకు పోరాడి సాధించిన హక్కులను కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేసేందుకు హక్కులను కాలరాస్తూన్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని,అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపై వచ్చి మన హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు స్కీం వర్కర్స్ అందర్నీ పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 అందించాలని 50 సంవత్సరాలు నిండిన హమాలి కార్మికులకు నెలకు 6000 రూపాయలు ప్రభుత్వం పించిని అందించాలని ఆశా వర్కర్లకు అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు స్కావెంజర్లకు పని భద్రతతో పాటు వేతనాలతో కూడిన స్కేలు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు నాలుగు కోడుల విధానాన్ని రద్దు చేసే వరకు కార్మిక లోకం కదం తొక్కుతూనే ఉంటుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ సమ్మె ర్యాలీలో రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల కొమరయ్య ఈదునూరి వెంకన్న మనబోతుల మల్లయ్య హమాలి కార్మిక సంఘం తోట వెంకన్న కూస వెంకన్న కొమ్ముల చిన్నారి, ఉసిల్ల నరసయ్య, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ భానోత్ దేవేందర్ ఈదునూరి సాయిలు బి మోహన్ ఆశా వర్కర్స్ యూనియన్ కొంగర విజయ,స్వరూప చంద్రకళ మహేశ్వరి స్కావెంజర్స్ నిర్మల పాష రామారావు విజయ, తోట రవి, మెండే అశోక్, సత్వాల నరసయ్య,దాసరి సురేందర్ లింగ్య ఈదునూరి నాగమ్మ సింగం ఉపేంద్ర బుజ్జమ్మ ఎలక్ట్రికల్ యూనియన్ జనార్ధన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిరసన తెలిపిన విద్యుత్ ఉద్యోగులు .....



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 12:** NCCOEEE–తెలంగాణ పిలుపుమేరకు ఎలక్ట్రిసిటీ అమెండ్మెంట్ బిల్ – 2025 వ్యతిరేకంగా గురువారం రామన్నపేటలో విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలనీ,విద్యుత్ సవరణ చట్టం 2025, వీబీజీరామ్ చట్ట విత్తన సవ రణ బిల్లు ఎల్బీపీలు 100శాతం విదేశీ పెట్టుబడి దారులను అనుమతించే విధానం మానుకోవాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఉద్యోగులు కట్ట శ్రీకాంత్, యం.కోటేశ్వరరావు, డి . మొతిరాం, పి.వేణు రెడ్డి, వి .సందీప్ కుమార్,పి .శ్రీనివాస్, అల్లే రమేష్, కే శ్రీనివాస్,నల్ల రాములు, కే .సత్తిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, టి.లక్ష్మి నారాయణ,మేకల సురేష్ ,ఎస్ కే చాంద్, కే . వెంకటేష్,ఎండి.అస్లాం, కొమ్ము .సైదులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన యువనాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఫిబ్రవరి 12:** అకాల మరణం చెందిన రాధారపు లక్ష్మమ్మ పార్థివదేహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో, వార్డ్ మెంబెర్ రేపాక పారిజాత యాదయ్య, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్ ,కాటపల్లి యాదయ్య, మందడి విధ్యాసాగర్ రెడ్డి ,రాస వెంకటేశం,ఈర్లపల్లి మల్లయ్య,రవ్వ నర్సింహా,బొల్ల నాగరాజు,గోళ్లేపల్లి యాదయ్య,గర్దాస్ కరుణాకర్,గర్దాస్ వెంకటేశం, గర్దాస్ మహేష్,బోనగిరి మధు,వెలిమినేటి నరేష్, బోనగిరి వెంకటేష్, సింగణబోయిన దినేష్, ఆంజనేయులు,నీరుడు నరేష్, జిట్టబోయిన వెంకటేష్, గర్దాస్ శ్రీకాంత్, కొమ్మగోని సంజీవ, మల్లం శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొమ్మటి అశోక్– అనుష దంపతుల కుమార్తె అక్షర సారీ ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,బాల్నే ప్రశాంత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభ నిర్వహించిన సర్పంచ్ రాంపెల్లి నిరోషా

**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 12:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామంలో గ్రామ సభ సర్పంచ్ రాంపెల్లి నిరోషా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించడం జరిగింది.ఈ అంశాలలో భాగంగా ముఖ్యంగా కుక్కల నివారణ,చర్యల గురించి వివిధ రకాల కార్యక్రమల గురించి సర్పంచ్ రాంపెల్లి నిరోషా మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి మధు సార్, ఉపసర్పంచ్ మాదాసు వెంకన్న, వార్డు సభ్యులు చీకటి వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, కోలా రజిత, ఇడంపాక లక్ష్మి, బంగారు రాజు, సోల్లెటి రవి, కోరుకొండ అలివేణి,తాత హైమ, అంగన్వాడీ టీచర్లు వివిధ రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



